



సలు ఆ పిల్లి ఆ యింటిలో ఎవరిని ఎక్కువగా ప్రేమిస్తున్నదీ అంటే రామయ్య కోడలిని. కాని రామయ్య కోడలికి ఆ పిల్లి అంటే తగని మంట. ఆమె రెండు నెలల క్రిందటనే మొదటిసారిగా అత్తగారింటికి వచ్చింది. వయస్సు పదునాలుగు సంవత్సరములే అయినప్పటికీ పతిప్రేమ, అత్తగారి ఔదార్యము సంపాదించి నౌకర్లను ఆజ్ఞాపిస్తూ యింటి పెత్తనమంతా తానే చెలాయిస్తున్నది. అత్తగారు పూజా పునస్కారాలతో కాలం గడుపుతున్నారు.

ఇంట్లో తలుపులు తెరిచి వున్నప్పుడు కొంచెం ఏమరుపాటున వుంటే చాలు పిల్లి సమస్తమూ తన పొట్టన పెట్టుకొనేది. రామయ్యకోడలు నేయి కళాయిలో వేసి అటు తిరిగేటప్పటికి నేయి పిల్లిపొట్టలోకి వెళ్లేది. ఆమె పాలు గుమ్మంలో పెట్టి వంట మనిషితో చెప్పటానికి వెళ్లి వచ్చేలోపుగ అంతా గే త్రాగుతూ ఉన్నది. ఎన్నోరోజుల

అవి అదృశ్య మయ్యేవి. ఒకరోజు తిన భర్తకిష్టమైన పాలకోవా చేసి గదిలో దాచి వచ్చింది. భర్త రాగానే పెట్టబోయే టప్పటికి పళ్లెం నాకివేయబడి వుంది. ఈ విధంగ అందినవన్నీ పిల్లి గుటకాయస్వాహా చేస్తూ యుంటే ఆమె కాయింట్లో గడపటం దుస్సాధ్య మయిపోయింది. ప్రతిరోజూ భర్తకు తుడిచివేయబడ్డ భోజనము, అత్తగారి చివాట్లు దొరుకుతూ యుండేవి.

ఈ స్థితితో విసిగి, వేసారి ఆమె దీనిని ఏవిధంగా వదిలించగలనా అని ఒక రాత్రి అంతా ఆలోచించింది. మరునటి ఉదయం లేచి వంటింట్లోకి వస్తూండగానే గదిలో పిల్లి కూర్చుని యుంది. ఆమెను చూడగానే కుర్రుమంది. ఆమె పాలగిన్నె వంటింట్లో పెట్టి పీటకొలుకు వేరేగదిలోకి వెళ్లి వచ్చేప్పటికి పిల్లి. పాలుత్రాగుతూ ఉన్నది. పాపం! అది ఆమెను చూడకపోవటంవలన

నుండి ఎదురుచూస్తున్న సమయం ఆమెకు నేడు లభించింది. ఇంకేముంది? కసిదీర ఆ పీటను పిల్లిపై విసిరికొట్టింది. వెంటనే అది కళ్లుమూసి ఒళ్లువిరుచుకుని పడిపోయింది.

పీటశబ్దము విని చీపురువదలి పనిమనిషి, వంటగది వదలి వంటమనిషి, పూజగది వదలి అత్తగారు అంతా ఆ స్థలం చేరుకున్నారు. కోడలు అపరాధినివలె సిగ్గుపడి తలవాల్చి నిలుచుని యుంది. పనిమనిషి అందుకుంది హారామ! ఇంటికోడలు పిల్లిని చంపింది. అమ్మగారూ! ఇది చాల చెరుపుసుమా! అంతలో వంటమనిషి అమ్మా! పిల్లిహత్య మానవహత్యతో సమానం. అందువల్ల ఆ పాపంపోయేవరకు మనం ఆహారపానీయాలు ముట్టుకో కూడదు అంది. "అవును. ఈ సమస్య పరిష్కారమయ్యేవరకు మనం ఏమీ ముట్టకూడదు." అని అత్తగారు పురోహితునికి కబురుచేసింది. ఆయన మరుక్షణానికి హాజరయ్యాడు. ఆయనను చూడగనే దాది "శాస్త్రిలుగారూ! పిల్లి హత్యచేసినవారికి

ఎలాంటి నరకం ప్రాప్తిస్తుంది ?" అని అడిగింది.

శా : అమ్మా పిల్లి ఏ ముహూర్తాన చంపబడిందో తెలిపితే విపులంగ చెప్తాను.

పనిమనిషి : ఉదయం ఏడుగంటలకు. శాస్త్రిలుగారు పంచాంగం తిరగవేసి, వేళ్లు లెఖ్ఖించి, నుదుట చేతులుపెట్టుకొని ఆలోచిస్తూ "ఇది చాల చెరుపు, చెడు ఘడియలలో పిల్లిహత్యజరిగింది"అన్నాడు. ఈమాట వినగానే అత్తగారు కంట్లె నీరు పెట్టుకుని "అయితే యిప్పుడేం చెయాలో తెల్పండి" అంది. శాస్త్రిలు నవ్వుతూ "మీరెందుకు విచారిస్తున్నారు ? మాబోటి పురోహితులు ఎందుకున్నారనుకున్నారు? శాస్త్రిలలో ప్రాయశ్చిత్త విధాన ముంది. ప్రాయశ్చిత్తముతో సమస్తమూ సమసిపోతుంది". "అందుకే మిమ్మలను పిలిపించాము. ఇప్పుడేం కావాలో తెల్పండి."

"కావలసిందేముంది ? పిల్లికి బదులుగా ఒక బంగారు పిల్లిని చేయించి కోడలుగారితో దానం యిప్పించాలి. ఆ తరువాత 21 రోజులు పూజ జరపాలి. బంగారుపిల్లిని దానంచేసేవరకు యిల్లు అపవిత్రంగానే యుంటుంది."

"అయితే పిల్లిని చేయించటానికి ఎన్ని తులాల బంగారం కావాలి ?"

"ఎన్ని తులాలా ? అసలు శాస్త్రిలలో పిల్లిఎత్తుగల బంగారం కావాలని యుంది. కాని యిప్పుడు కలియుగం వచ్చేసింది. ధర్మకర్మాలు నాశనమయిపోయినవి. శ్రద్ధ అనేది అసలు లేదు. అందువల్ల పిల్లిఎత్తుగల బంగారం ఎందుకు ? పిల్లిని చేయించటానికి 20, 21 తులాలు లేనిదే ఏం బాగుంటుంది? అందువల్ల 21 తులాలైనా పెట్టి పిల్లిని చేయించి దానం చెయ్యాలి.

ఈ మాటతో అత్తగార్కి హడలుపుట్టి కళ్లు పెద్దవిచేస్తూ "అమ్మనాయనో ! 21 తులాలే ! శాస్త్రిలుగారూ, ఇది చాల ఎక్కువగా యుంది. ఏం ? ఒక తులంతో పిల్లినిచేయటానికి వీలుండదా ?"

శాస్త్రిలు నవ్వి అన్నాడు "అమ్మా ! నీకు కోడలుకంటె డబ్బు ఎక్కువా ? కోడలి తలకు మహాపాపం చుట్టుకుంది. అందువల్ల లోభత్వం చూపకూడదు. ఏదో యిద్దరూ ఘర్షణపడి చివరకు 16 తులాల బంగారంతో పిల్లిని చేయించటానికి నిర్ణయించారు. తరువాత పూజాద్రవ్యముల విషయం వచ్చింది. శాస్త్రిలుగారు తానే పూజలు స్వయంగ జరుపుతాననీ, కావలసిన సామగ్రి తెప్పించవలసినదనీ కోరాడు. సరే. ఏమి సామగ్రి కావాలయ్యా అంటే అరె. ఎంతో ఎందుకు ? చాల తక్కువలోనే జరుపుదాం. దానములకు 10 మణుగుల గోధుమలు, ఒకమణుగు బియ్యం, ఒక మణుగు పప్పు, 4 వీశెల నెయ్యి, ఏదో తోచినంత ఉప్పు చాలు. అంతే. మరేమీ అక్కర్లేదు.

"ఓరి బాబోయ్ ! యింత సామానే ! అయితే శాస్త్రిలుగారూ దీనికే 100, 150 రూపాయలు ఖర్చుఅయ్యేటట్లు వున్నదే !

"ఇంతకంటె తక్కువతో పనికాదు. పిల్లి హత్యఅంటే మాటలా ? ఖర్చుకుముందు కోడలుచేసిన పాపకృత్యం ఆలోచించండి. ఇది ప్రాయశ్చిత్తం. అంతేగాని నవ్వులాటనుకున్నారా ? పాపానికి తగిన ఖర్చు పెట్టాలి" అని కోపం నటిస్తూ శాస్త్రిలు తన గ్రంథాలు సర్దుకుని లేవబోయాడు. కాని అక్కడ అందరూ ప్రాయశ్చిత్తం బ్రాహ్మణుడు సూచించిన విధంగా జరగాలన్నారు. గతిలేక అత్తగారు ఆయన కాళ్ల మీదపడి పూజలు సాగించమని బ్రతిమిలాడింది. ఈ అదను చూచి శాస్త్రిలు 21 దినములూ కూడ 21 రూపాయలు దానం చెయ్యాలి. రెండు పూటలూ అయిదు అయిదుగురి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. నేను విడువకుండ రెండుపూట్ల వస్తూయుంటాను లెండి ! సరే. ఇప్పుడు నాకు 11 తులముల బంగారం యిప్పించండి రెండుగంటలలో పిల్లిని తయారుచేయించి తెస్తాను. వచ్చేటప్పటికి పూజసామగ్రి తెప్పించి యుంచండి. చూశారా, పూజ కొరకు......అని మాట పూర్తికాకమునుపే పని మనిషి ఆయాసంగా పరిగెత్తుకువచ్చి, ఒగార్చుకుంటూ నిలబడింది. అందరూ ఉలిక్కిపడి అటు చూచారు. అత్తగారు గాభరాగా "ఏంటి ? ఏం జరిగింది ?" అని తొందర చేసింది. పనిమనిషి అలా ఆయాసపడుతూ "అమ్మా పిల్లిలేచి పోయింది" అంది. బ్రాహ్మణుని ముఖం వెలవెలపోయింది. (హిందీనుండి)

★

# వస్త్రాన్వేషణ

(8-వ పేజీ తరువాయి)

15 నిమిషాలు గడిచాయి. జనం 'క్యూ'లో నిలబడ్డారు. తలుపు తెరువబడ్డది అతను ఓచిన్నమాట ఒకుఱ్ఱవాని నెత్తిమీ నెక్కించి వచ్చేసేడు. ఏంతోమంది ఎనో కూతలు కూసేరు. ఎందుకూ చెవిటివ్వా చెవులో శంఖం ఊదడం !

జనంలో గాభరా హెచ్చయింది 'క్యూ' పాడయింది. మూడవ వర్గానికి చెందిన వ్యక్తులకు దొరికింది యీ మాటు గుడ్డ.

జేబుల్ని చేత్తో పట్టుకోని జారపడ్డాను. యీమాటు కిటికీ ద్వారా అమ్ముతున్నారు వర్తకులు వ్యక్తులకు. ఆ కిటికీ ఊచలాధారం కోసం కనీసం ఓ యాభైచేతులయినా ప్రయత్నిస్తున్నాయి.

ఆధారం దొరికింది. కానిఅదృష్టం లేదు వర్తకముఖుణ్ణి అయిసరికలా 'అయిపోయింది గుడ్డ' అనే నినాదాలు దిక్కులు పిక్కటిల్లుతున్నాయ్. జనం అందరూ మాయం అయిపోయారు.

వెధవగుడ్డ. అంత మంచిది కాదట.

మరి నాల్గవరకం మనుష్యులకి నాల్గవ రకం గుడ్డలయినా లేవూ ?

★

